ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 24, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# పీఎం యోజన ఎపీకే పేరుతో మోసం

## ఖాతా నుంచి రూ.94,999 కాజేసిన సైబర్ నేరగాళ్లు



కరీంనగర్ క్రైం,జూన్ 23,ప్రజాజ్యోతి: కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో పంపిన నకిలీ ఎపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసిన ఓ వ్యక్తి సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ. 94,999 కోల్పోయిన ఘటన కరీంనగర్‌లో వెలుగుచూసింది,త్రీ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంవావి లాలపల్లికి చెందిన మావురపు తిరుపతి (37) అనే వ్యక్తి జ్యోతినగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు శాఖలో ఉన్న తన ఖాతా నుంచి జూన్ 16న అనుమానాస్పదంగా నగదు డెబిట్ అయింది.



# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వీర్నపల్లి కేజీబీవీ లో తనిఖీ

రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూన్-23 (ప్రజాజ్యోతి) ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పప్పులు, నూనె, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, గడువు తేదీని

# జిల్లా కలెక్టర్ కు అధికారుల శుభాకాంక్షలు

- జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం
- మర్యాద పూర్వకంగా కలిసిన డోర్స్ అధికారుల



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ - 22 (ప్రజాజ్యోతి) జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9వ తేదీన ముగియగా రాష్ట్రస్థాయిలో కచ్చితత్వ వివరాల నమోదు, ప్రక్రియ సరిగా పూర్తి చేయడం సందర్భంగా జిల్లా సమీకృత

# అటవీ--రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అటవీ భూముల ప్రతిపాదనలు జూన్ 30లోగా సమర్పించాలి
- భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలి





# ఇండస్ట్రీస్ పేరుతో మహా దోపిడీ

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

– రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

– బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ



**కోనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. మంగళవారం రోజున కొనరావు పేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ. విద్యుత్ సమస్యలతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కొనరావు పేట మండలంలో ఇటీవలే వెలుగులోకి వచ్చిన మూడు వడ్ల లారీల కుంభకోణంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం విక్రయించిన రైతులకు లారీల ట్రక్ షీట్లు అందకపోవడంతో రైతుల ఖాతాలో డబ్బులు జమ కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులకు బకాయిలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వడగళ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారి వేల్పుల తిరుపతి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్, కడర్ల వికాస్, బూత్ అధ్యక్షులు దూర శంకర్, పిల్లి వెంకటేష్, చౌటపల్లి వెంకన్న, మల్లబోయిని విజయ్, సాగర్ల శ్రీనివాస్, బుర్ర ఆంజనేయులు గౌడ్, వెలిశాల శేఖర్ ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

– హానికరమైన విషయాలకు ధైర్యంగా "నో" చెప్పాలి:

– రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**సుల్తానాబాద్, జూన్ 23: (ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతోందన్నారు. విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా హానికరమైన విషయాలకు ధైర్యంగా "నో" చెప్పే అలవాటు పెంపొందించుకోవాలని అన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండటమే వాటి నిర్మూలనకు మొదటి అడుగని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు, వాటి నుంచి బయటపడే మార్గాలపై కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం, పోలీసు అధికారులు కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజంలో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, సీఐలు రంజిత్ రావు, రాజ్‌కుమార్, ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, మల్లేష్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల డైరీ అధ్యక్షుడిగా ఐలయ్య

:ఇల్లంతకుంట జూన్23 (ప్రజజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామ కరీంనగర్ డైరీ ఎన్నికలు మంగళవారం. నిర్వహించగా అధ్యక్షుడిగా నక్క ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుతూ సంస్థ అభివృద్ధికీకృషి చేస్తానని పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు నా ఎన్నికకు సహకరించి న డైరెక్టర్లకు పాల ఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి సతీష్ రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ ఏమ్ డి ఆరిప్ హరీష్సంస్థ కార్యదర్శి ముత్యం రెడ్డి ఉమ్మారెడ్డి మహేందర్ రెడ్డి మనోహర్ రెడ్డి. రాగాల శ్రీనివాస్. చెక్కిళ్ళ ఎల్లయ్య శ్రీనివాస్ అనిల్ వెంకట పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు



## నాగారం ప్రైమరీ పాఠశాలలో అక్షరాభ్యాసం



**కొనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నాగారం ప్రాథమిక పాఠశాలలో ని చిన్నారులకు మరియు అంగన్వాడి పిల్లలకు అన్న ప్రసన్న తో పాటు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ, మాట్లాడుతూ. చిన్నారుల శారీరక మరియు మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం, ఉప సర్పంచ్ కీర్తన, వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్ తీగల అంజలి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు, ఆయా, పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ వేములవాడ పట్టణ నూతన కమిటీ ఎన్నిక



**వేములవాడజూన్,23:ప్రజాజ్యోతి.** విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహకఆధ్వర్యంలో విశ్వహిందూపరిషత్,వేములవాడపట్టణన ూతనకమిటీనిగాయత్రీ మాత ఆలయం లోఎన్నుక ోవడం జరిగింది.నూతనముగా ఎన్నికయిన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ ఈ సందర్భంగా దేశం కోసం ధర్మం కోసం విశ్వ హిందూ పరిషత్ కృషి చేస్తుంద్దని హిందువుల నూ సంగటితం చేసి హిందూ ధర్మం పరిరక్షణ కూ కృషిచేస్తామని ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ వేములవాడ నూతన పట్టణ కమిటీ తెలియజేసినది ఈ కమిటీ లో అధ్యక్షులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి గుండోజి గోపాల్, ఉపాధ్యక్షులు చేకూర్తి నవీన్,తోట అజయ్, సహకారదర్శి పుల్లూరి ఆంజనేయులు, సామాజిక సమరత జక్కం శివప్రసాద్, బజరంగ్ సహ సంయోజక్ హరచారి శ్రీరామ్ శర్మ,ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమం లో నూతన పట్టణ కమిటీ,జిల్లా సహ కార్యదర్శులు గడప కిషోర్ రావు, నాగుల రాముల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### క్షణకాలపు మత్తు జీవితాంతం కన్నీళ్లను మిగుల్చుతుంది

–: మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి;** డ్రగ్స్ అనేవి కేవలం ఒక వ్యక్తినే కాకుండా అతనిపై ఆధారపడిన కుటుంబాన్ని, సమాజాన్ని కూడా నాశనం చేస్తాయని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన "నశా ముక్త్ భారత్" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షణకాలపు మత్తు జీవితాంతం కన్నీళ్లను మిగుల్చుతుం దని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సరదాగా మొదలైన అలవాట్లు క్రమంగా వ్యసనాలుగా మారి వ్యక్తుల జీవితాల ను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని హెచ్చరి ంచారు. ఉద్యోగ బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి వారిని చెడు వ్యసనాల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. న కోసం కృషి చేయాల్సిన అవసరం ఉం దన్నారు. అనంతరం "డ్రగ్స్‌కు నో చెబుదాం – జీవితానికి ఎస్ చెబు దాం" అనే నినాదంతో కార్యాలయ సిబ్బందితో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అకౌంటెంట్ నాగవేణి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నశా ముక్త్ భారత్ కో–ఆర్డినేటర్ శ్యామల, ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డీ–అడిక్షన్ సెంటర్ సిబ్బంది మౌనిక, హరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**– మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– వీర్నపల్లి కేజీబీవీ లో తనిఖీ**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -23 (ప్రజాజ్యోతి) ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పప్పులు, నూనె, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ కు అధికారుల శుభాకాంక్షలు

**– జనగణన – 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం**

**–మర్యాద పూర్వకంగా కలిసిన డోర్స్ అధికారుల**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ – 22 (ప్రజాజ్యోతి) జనగణన –2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. జనగణన–2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9వ తేదీన ముగియగా రాష్ట్రస్థాయిలో కచ్చితత్వ వివరాల నమోదు, ప్రక్రియ సరిగా పూర్తి చేయడం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల (డోర్స్) తరఫున జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డోర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ 32వ జాతీయ సభ విజయవంతం చేయండి



**వేములవాడ, జూన్, 23: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో మంగళవారం రోజున వేములవాడ మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఎం ఆ ర్ పీ ఎస్ రాష్ట్ర నాయకు లు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ అవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. జూలై 7న ఎం ఆర్పీ స్ 32 వ ఆవిర్భావ దినొచ్ఛవం గణంగా నిర్వహించలని కోరారు. అలాగే ఈ నెల 25న ఉదయం 11:00 గంటలకు ఎం ఆర్పీ ఎస్ వేములవాడ నూతన మండల కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు కావున మాదిగ ప్రజా ప్రతినిధులు మాదిగ విద్యార్థులు మాదిగ మేదావులు మాదిగ కుల బంధువులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ ధోబ్బల ఆనంద్ మాదిగ ఎంఆర్పీఎస్ వేములవాడ మండల కన్వీనర్ సామల్ల ప్రతాప్ మాదిగ ఎంఆర్పీఎస్ వేములవాడ మండల కో కన్వీనర్ గుడిసె అరుణ్ కుమార్ మాదిగ మల్లరపు దుర్గయ్యా మాదిగ జింక శ్రీదర్ మాదిగ కట్కూరి దివాకరు మాదిగ మచ్చ బుచ్చయ్య మాదిగ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అవకతకాలపై టోల్ ఫ్రీ నెంబర్లకు బాధితులు ఫిర్యాదు చేయగలరు

**–ఎంపీడీవో రాజేందర్**

**గంభీరావుపేట జూన్ 23 (ప్రజా జ్యోతి);** గంభీరావు పేట మండల పరిదిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై మంగళవారం రోజున ఎంపీడీవో రాజేందర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేయుచున్న లబ్దిదారులకు మీ గ్రామములో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు లేదా నిర్మాణం ఇతర చెల్లింపు కొరకు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసిన చో ఈ టోల్ ఫ్రీ 18005995991 నెంబరకు కాల్ చేయగలరు అని ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. మరియు ఇందిరమ్మ ఇళ్ల విషయములో ఎవరైనా మీ దగ్గర ఖర్చుల కొరకు డబ్బులు అడిగిన చో మీరు లికిత పూర్వకంగా మరియు మౌకికంగా మా కార్యాలయంలో ప్రజలు చేయాలని ఇందిరామ లబ్ధిదారులను కోరారు.

# డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి:

**– కందుల శ్రీనివాస్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**



**సుల్తానాబాద్, జూన్ 23: (ప్రజా జ్యోతి)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం చేసిన త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా 'బలిదాన్ దివాస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, దేశంలో "ఏక్ దేశ్ -- ఏక్ నిషాన్ -- ఏక్ విధాన్" సిద్ధాంతం కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ ఐక్యతకు విఘాతం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు కోసం ఆయన చేసిన ఉద్యమం, త్యాగం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. దేశ సమగ్రత, జాతీయత, దేశభక్తి విలువలను కాపాడేందుకు ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. నేటి యువత డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ముఖర్జీ కలలు, ఆశయాలు సాకారమవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట నాగేశ్వర్, మెండే శంకరయ్య, మల్క భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, భూషణవేణి మనోహర్, బండారి లత, పెరక రమేష్ పటేల్, ఎనగందుల ఎల్లయ్య, దాసరి చందు పటేల్, సాట్టు నరేష్, శాలిగంటి కొమురయ్య, చట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, ఇరుకొండ పర్శరాములు, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

– గంగాధర ప్రజా కార్యాలయంలో 107 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.



గంగాధర జూన్ 23: (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో, ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 107 మంది లబ్ధిదారులకు రూ. 29,000,00/- ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం మంజూరు అయింది. మంగళవారం గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పంపిణీ చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కంటే రెట్టింపు చెక్కులను కేవలం రెండేళ్లలోనే పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముద్దం నగేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,ప్రధాన కార్యదర్శి రొమాల రమేష్,కార్యదర్శి రాచమల్ల భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సర్పంచ్ లు రామిడి రాజిరెడ్డి,రాచమల్ల రవి,వేముల భాస్కర్,బీర్ల ఆనంద్,రేండ్ల శ్రీనివాస్,బాసనవేని శ్రీనివాస్,చిందం ఆంజనేయులు,బారాజు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, సాగి అజయ్ రావు,కదారి కనకయ్య,ఆరే రాజశేఖర్,కోలేపాక మల్లేశం,గుండవేని తిరుపతి,దికొండ మధు, అనంతరావు,మాజీ సర్పంచ్ గుజ్జుల బాపు రెడ్డి, వంగల పరందాములు,మాజీ ఎంపిటిసి కొలపురం లక్ష్మణ్, పొత్తూరి,ప్రభాకర్, మోహన్ రెడ్డి,ఏమిరెడ్డి నాగేందర్,కొల ప్రభాకర్, అదిపల్లి శ్రీనివాస్, పవుల్,గగన్,ప్రేమ్ మరియు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ నేతల ఘన నివాళులు



ముస్తాబాద్, జూన్ 23 (ప్రజా జ్యోతి):భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా "బలిదాన్ దివస్"ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, చిట్నేని శ్రీనివాస్ రావు, కరెడ్ల రమేష్ రెడ్డి, మెంగని మహేందర్, బాధ నరేష్, తాండ్ర రామ్ గోపాల్, కామెటికారి పద్మ, పప్పుల శ్రీకాంత్, దీటి సత్తయ్య, వేణుగోపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత సమైక్యత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదనే సిద్ధాంతంతో ఆయన కశ్మీర్ పూర్తి స్థాయిలో భారతదేశ అంతర్భాగమేనని బలంగా నినదించారని పేర్కొన్నారు. హిందూత్వ భావజాల వ్యాప్తికి, జాతీయవాద ఉద్యమ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ జాతీయవాద శక్తికి బాటలు వేసిన మహానేతగా గుర్తింపు పొందారని అన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి పునాదులు వేసిన నాయకుల్లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒకరని పేర్కొన్నారు .దేశాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్యామా ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ వంటి పథకాలు ఆయన ఆశయాలకు నిదర్శనమని నాయకులు తెలిపారు.

# ముస్తాబాద్ రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా

100% సబ్సిడీపై కందుల మినీకిట్ల పంపిణీ -- రైతులకు ఆధునిక సాగుపై అవగాహన



ముస్తాబాద్, జూన్ 23 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ రైతు వేదికలో మంగళవారం రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా (సీడ్ మేళా) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 30 మంది రైతులకు 100 శాతం సబ్సిడీపై కందులు (రెడ్‌గ్రామ్) మినీకిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కె. అనూష మాట్లాడుతూ, రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అలాగే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తమ ప్రాంతానికి అనుకూలమైన సన్న రకాల వరి సాగు చేపట్టడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. నరేష్, ఎం. రేవతి, బి. అఖిల రైతులకు విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, పంటల నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొండల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టి అధిక దిగుబడులు, అధిక ఆదాయం సాధించాలని అధికారులు కోరారు.

## ఇల్లంతకుంట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ బలిదాన్ దివాస్



ఇల్లంతకుంట జూన్ 23 (ప్రజాజ్యోతి) భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు జాతీయవాది, దేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అర్పించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాం సందర్భంగా మంగళవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా భూముల అనిల్ కుమార్ మాట్లాడుతూ "ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్ నహి చలేంగే"(ఒక దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదు) అన్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు అని స్పష్టం చేశారు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బలిదాన్ దివస్ గా జరుపుకుంటామని అన్నారు. కాశ్మీర్లో అమలవుతున్న ప్రత్యేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ. 1953 లో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లోకి ప్రవేశించిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. ఆ తరువాత కొన్ని రోజులకే 1953 జూన్ 23న ఆయన అనుమానాస్పద స్థితిలో కళ్ళు మూశారని అన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కలలుగన్న సమగ్ర సమైక్య భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఆయన ఆశయాలు స్ఫూర్తి వంతమైన జీవితం మనకు ఎల్లప్పుడు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పండగ లక్ష్మణ్, కూనబోయిన బాలరాజ్, దూది సుధీర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పినికాసి అనిల్, కరికె నవీన్ కుమార్, కోశాధికారి పిల్లి గోపాల్, కార్యదర్శి లుంకోజ్ చంద్రం, కార్యవర్గ సభ్యులు కూనబోయిన పరశురాములు, తుమ్మనపల్లి కమలాకర్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రేణికుంట రైతు వేదికలో విత్తన మేళా



తిమ్మాపూర్ జూన్ 23 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 30 తేది వరకు రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ మేళాలో రైతులకు నాణ్యమైన సన్న రకాల వరి విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఎ.పి అందుబాటులో ఉంచడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు రైతులకు సన్న రకాల వరి విత్తనాల ప్రత్యేకతలు,అధిక దిగుబడికి అనుసరించాల్సిన సాగు విధానాలు,అలాగే నానో యూరియా అలాగే నానో డి ఏ పి వినియోగం వల్ల ఎరువుల సామర్థ్యం పెరగడం, ఖర్చులు తగ్గడం, పంటల దిగుబడి మెరుగుపడడం వంటి అంశాలను అధికారులు వివరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు రైతులు ఈలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు,ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఎలుక అంజనేయులు, మానకొండూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, వ్యవసాయ అధికారి సురేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత,ఆత్మ అధికారి అర్చన,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ--రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలి

:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అటవీ భూముల ప్రతిపాదనలు జూన్ 30లోగా సమర్పించాలి

..భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలి



**పెద్దపల్లి, జూన్-23 ప్రజా జ్యోతి:**జిల్లాలో అటవీ, రెవెన్యూ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో డీసీపీ రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక రవాణా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరగాలని సూచించారు. ఇసుక తవ్వకాల అనుమతులకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని ఆదేశించారు.

రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు చేపట్టి పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన అటవీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. గెజిట్‌లో నమోదైన కొన్ని పోడు భూముల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య, ఇన్‌చార్జి డీఎఫ్‌వో నవీన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి మీద పెట్టుబడి మీ పిల్లలకు భవిష్యత్తు

– ఎలుక సంతోష్ కుమార్ తనుశ్రీ చైర్మన్



**తిమ్మాపూర్ జూన్ 23 ( ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లో మంగళవారం తనుశ్రీ చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవలే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ బంగారంపై ఒక సంవత్సరం పాటు ఎవరు పెట్టుబడి పెట్టవద్దని తెలియజేశారు అంటే బంగారం కంటే విలువైనది భూమి అని ఈ సందర్భంగా చైర్మన్ సంతోష్ కుమార్ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సమావేశంలో తనుశ్రీ ఇన్ఫ్రా చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టుబడి పెట్టిన వారు భవిష్యత్తులో ఎప్పటికీ నష్టపోరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు,రాంగోపాల్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ జ్యోతి, శోభ రాణి, నరేష్, చందు రఘుపతి, తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ పాఠశాల బంద్ విజయవంతం..

– ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు కల్పించాలి

– ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

– ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి:** ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలని విద్యాసంస్థల పరిష్కారం కోరుతూ ఏబీవీపీ ఇచ్చిన బంద్ పిలుపు పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు విద్య నాశనం అవుతున్నాయని రాష్ట్రంలో యొక్క రేవంత్ రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతూ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను గోస్తలపాలు చేస్తున్నటువంటి యొక్క ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు రోజుకు మితిమీరిపోతూ విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ నూతన విద్య హక్కు చట్టం తుంగలో తొక్కుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పట్టించుకోకుండా యొక్క రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది ఈ రాష్ట్రంలో ఎంఈఓ మరియు డీఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అదేవిధంగా డిమాండ్ చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు పొత్తులగా మారి పాఠశాల విద్యను గాలికి వదిలేసిన ఈ ముఖ్యమంత్రి పాఠశాల విద్యను ఈ తెలంగాణ ప్రాంతంలో నాశనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అదేవిధంగా మొన్నటికి మొన్న యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో 27 వేల పాఠశాలలు ఉన్న వాటిని 24 వేల పాఠశాలలో మూసి వేయడం జరుగుతుంది కేవలం 4000 పాఠశాలలను నడుపుతామని చెప్పడం జరిగింది దీనిద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు దళిత బహుజన గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమై విద్యార్థులను వారి జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ పాఠశాలలకు మద్దతు పలుకుతున్న యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే హెచ్చరిస్తున్నాం వెంటనే ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని మరియు ఎం ఈ పి 2020 ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ అజయ్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, జోనల్ ఇంచార్జ్ గణేష్, జశ్వంత్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

: ఎస్ఐ మధుకర్




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి;** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మండలంలోని పెద్దకాల్వ గ్రామంలో గల మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ డీజీపీ ఆదేశాలు, రామగుండం పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పెద్దపల్లి డీసీపీ, ఏసీపీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణ, దేశసేవ వైపు దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఆయన, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షించి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత, పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఇంటినిర్మాణాన్ని నిలిపివేయాలి

## –జిల్లా కలెక్టరుకు స్థానికుల ఫిర్యాదు..

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్23 ప్రజా జ్యోతి;**మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని రంగంపల్లికి చెందిన స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా పూదరి హరీష్ మాట్లాడుతూ, 11వ వార్డు రంగంపల్లిలో పూదరి లక్ష్మి-నర్సయ్య దంపతులకు ఇందిరమ్మ గృహం మంజూరు కాగా, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా, తమ నివాస స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం పనులను చేయకూడదని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికి రాజకీయ అండదండలు ఉన్నాయనే ధీమాతో మున్సిపల్ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నారని తెలిపారు. ఇదేవిషయమై జిల్లా కలెక్టరుకు సైతం ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఉన్నతాధికారులు స్పందించి తమ స్థలంలో ఇంటి నిర్మాణం జరపకుండా చూడాలని కలెక్టరుని ఫిర్యాదులో కోరారు.



# భారీ వర్షాలపై అప్రమత్తం..

**– పట్టణంలో విస్తృత పర్యటన చేసిన మున్సిపల్ కమిషనర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి;** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్లు జలమయం కావడం, డ్రెయిన్లు మూసుకుపోయి మురుగునీరు రోడ్లపైకి చేరిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మంగళవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 11వ, 18వ, 30వ వార్డుల్లో దాదాపు రెండు గంటలపాటు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి సమస్యలను గుర్తించారు. పర్యటన సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ఓపెన్ ప్లాట్ల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై మున్సిపల్ చట్టం--2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు డ్రెయిన్లలో చెత్తాచెదారం వేయడం వల్లనే నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి మురుగునీరు ఇళ్లలోకి చేరే పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమలు, సీజనల్



వ్యాధులు ప్రబలకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పారిశుధ్య చర్యలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో కౌన్సిలర్లు మక్సూద బేగం, హీనా–ఆదిల్ ఖాన్, నాయకులు శంషీర్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు అధికారులు సాగర్, వసీం, చరణ్, సమీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, జవాన్లు వేణు, అనిల్, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. శీర్షిక సూచనలు:

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**గంభీరావుపేట జూన్ 23 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర , రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల పిలుపు మేరకు మంగళవారం రోజున మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశ ఏకత్వం కోసం,ఒకే దేశం -- ఒకే విధానం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారికి వందనాలు ఆర్టికల్ 370 వ్యతిరేక పోరాటంలో జాతీయ సమగ్రత కోసం తన జీవితం అంకితం చేసినఆ మహోన్నత త్యాగం ఎప్పటికీ భారత చరిత్రలో చిరస్మరణీయం. ఒక దేశంలో రెండు విధానాలు, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండవు" అనే ఆయన నినాదం ఈరోజు సాకారం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు



నర్సింలు నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ రాజు నాగరాజు గౌడ్ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## కోనరావుపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్

**కోనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి)**కొనరావు పేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో నితిన్ నబిన్ ఆదేశాల మేరకు బలిదాన్ దివాస్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఒక దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు ఉండరాదని అన్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు అని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీకి ఎన్నో విధాల సేవలు అందించాలని వారి ఆశయాలకు అనుకూలంగా ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారి వేల్పుల తిరుపతి, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు సీనియర్ నాయకులు జింక వెంకటి, మోతుకు మోహన్ ,కదర్ల వికాస్, బూత్ అధ్యక్షులు దూర శంకర్, పిల్లి వెంకటేష్ వెంకట్ ,విజయ్ బాలరాజు, శంకర్ ,మల్లేశం శ్రీ,నివాస్, ఆంజనేయులు ,శేఖర్, విట్టల్, లింబయ్య ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో మున్సిపల్ మేయర్లకు, చైర్పర్సన్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జూన్,23:ప్రజాజ్యోతి.** హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ మేయర్లు, చైర్పర్సన్ల కోసం నిర్వహించిన సామర్థ్యాభివృద్ధి (కెపాసిటీ బిల్డింగ్ ) శిక్షణ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. పట్టణాభివృద్ధి, మున్సిపల్ పాలన, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, పట్టణ ప్రణాళిక తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల చైర్పర్సన్లు పాల్గొని అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమంలో పొందిన సూచనలు, ఆధునిక పట్టణ నిర్వహణ విధానాలను వేములవాడ మున్సిపాలిటీలో అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణలో మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు

## పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**



**కాల్వశ్రీరాంపూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సిబ్బందికి ఆదేశించారు .కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వెన్నంపల్లి గ్రామంలో మంగళవారం రోజున. ప్రభుత్వ భూమి గత కొంతకాలంగా వివాదం కొనసాగుతుంది. అట్టి భూమిని ఆయన పరిశీలించారు. వెంటనే సర్వే జరిపించి సమస్యను పరిష్కరించాలని ఆయన సిబ్బందికి సూచించారు. పెద్దంపేట గ్రామంలో గోదాం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన చేసి పది గుంటల భూమి ఎంపిక చేయాలని ఆయన అన్నారు .ఇందిరమ్మ పథకంలో నిర్మిస్తున్న ఇండ్లను త్వరితగతంగా పూర్తయ్య విధంగా కృషి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో దివ్య దర్శన్ రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్ .ఆర్ ఐ లు వినోద్. రాజేష్ .సీనియర్ అసిస్టెంట్ హాలీ .సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జూన్,23:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ పరిధిలోని శత్రాజ్పల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ స్వామి తండ్రి,1 వార్డు కౌనిల్సరు సంగ హనుమవ్వ భర్త సంగ లచ్చయ్య మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు

## టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**కొనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం భూక్యారెడ్డి తండా లో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా హైరిస్క్ గ్రామాల ప్రజలకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, మరియు జిల్లా వైద్యాధికారిని డా,అంజిలిన, ఆదేశాల మేరకు వైద్యాధికారి సురేష్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 86 మంది హై రిస్క్ వాళ్లకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భానోత్ నరేష్ నాయక్, హెచ్ ఎస్ రషీద్, సవైలాల్, టీబీ సూపర్వైజర్స్ మహిపాల్, జెత్య, ఎస్ టి ఎస్ గంగాధర్, ఎక్రే టెక్నీషియన్ బాలు, ఏఎన్ఎం జ్యోతి ,అశ్విని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలు భారతికి శాలువాతో సన్మానం



**ధర్మారం,జూన్23(ప్రజాజ్యోతిన్యూస్):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన చిలుక భారతిని మంగళవారం పలువురు బీజేపీ నాయకులు అభినందించాం ం.గోదావరిఖనిలోని ఆమె నివాసంలో నంది మేడారం బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ,అడ్వకేట్ భీమారపు సంపత్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భీమారపు సంపత్ మాట్లాడుతూ,పార్టీ పట్ల అం కితభావంతో పనిచేస్తున్న చిలుక భారతికి జిల్లా అధ్యక్షురాలి బాధ్యతలు దక్కడం సంతోషకరమని అన్నారు. మహిళల సాధికారతకు కృషి చేస్తూ, మహిళా మోర్చాను మరింత బలోపేతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ఇండస్ట్రీస్ పేరుతో మహా దోపిడీ

**– రూ.7 కోట్ల సీఎంఆర్ బియ్యం కుంభకోణం ఛేదించిన సుల్తానాబాద్ పోలీసులు**

**– రాష్ట్రవ్యాప్తంగా రూ.158 కోట్ల ప్రభుత్వ సొమ్ము స్వాహా చేసిన రైస్ మిల్లు నిర్వాహకులు అరెస్ట్**



**సుల్తానాబాద్, జూన్ 23: (ప్రజా జ్యోతి)** రైస్ మిల్లుల పేరుతో ప్రభుత్వాన్ని కోట్ల రూపాయల మేర మోసం చేస్తూ, సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యాన్ని అక్రమంగా విక్రయించిన ఇద్దరు రైస్ మిల్లు నిర్వాహకులను సుల్తానాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్‌కు చెందిన బండారి మారుతి, భాగస్వామి సౌఖ్యం అంజయ్యలు ప్రభుత్వానికి అందించాల్సిన వేలాది మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దారి మళ్లించి భారీ ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో ఒక్క సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ ద్వారానే ప్రభుత్వానికి సుమారు రూ. 7 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామగుండం డీసీపీ భూక్య రామ్‌రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్ భగత్‌నగర్‌కు చెందిన బండారి మారుతి, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన సౌఖ్యం అంజయ్య కలిసి సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ నిర్వహిస్తున్నారు. వీరు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థతో సీఎంఆర్ ఒప్పందం కుదుర్చుకుని ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యంగా తిరిగి ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా, నిబంధనలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారు. 2023-24 సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వానికి మొత్తం 2,119.125 మెట్రిక్ టన్నుల బియ్యం అందించాల్సి ఉండగా కేవలం 515.158 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. మిగిలిన 1,603.967 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా బహిరంగ మార్కెట్లో విక్రయించి భారీ లాభాలు పొందినట్లు విచారణలో వెల్లడైంది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 7 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా రైస్ మిల్లుల పేరుతో బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు నిల్వల్లో ఉన్న ప్రభుత్వ ధాన్యాన్ని కూడా అక్రమంగా వినియోగించినట్లు గుర్తించారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ ధాన్యాన్ని ఇతర అవసరాలకు ఉపయోగించడంతో పాటు బహిరంగ మార్కెట్లో విక్రయించినట్లు ఆధారాలు లభించాయని డీసీపీ తెలిపారు. 2025లో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన నిల్వల తనిఖీలలో 1,088.014 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత బయటపడింది. దీనిపై వివరణ కోరగా నిందితులు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేశారని తెలిపారు. పౌరసరఫరాల శాఖ అధికారులు పలుమార్లు గడువు ఇచ్చినా బియ్యం సరఫరా చేయకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో బండారి మారుతి గతంలో కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇదే తరహా సీఎంఆర్ అక్రమాలకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. శ్రీరాములపల్లిలోని సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా రూ. 69 కోట్ల మేర, కోరపల్లిలోని మహాశక్తి ఇండస్ట్రీస్ ద్వారా రూ. 62 కోట్ల మేర, కాట్నపల్లిలోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్ ద్వారా రూ. 20 కోట్ల మేర ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ మూడు కేసులతో పాటు ప్రస్తుత సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ వ్యవహారాన్ని కలుపుకుని మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ. 158 కోట్ల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయిందన్నారు. బండారి మారుతిపై గతంలో హత్య, హత్యాయత్నం, మోసం తదితర నేరాలకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు అనంతరం నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం కరీంనగర్‌లోని కట్టరాంపూర్ ప్రాంతంలోని ఓ జిమ్ వద్ద నిందితులు ఉన్నట్లు సమాచారం అందడంతో సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్‌రావు ఆధ్వర్యంలోని పోలీసు బృందం చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకుంది. అనంతరం నిందితులను సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ నిర్వహించారు. కేసుకు సంబంధించిన ఆధారాలు సేకరించిన అనంతరం కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ భూక్య రామ్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, మల్లేష్, సనత్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌రెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విత్తనమేళ కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ,జూన్,23:ప్రజాజ్యోతి.**రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యంఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలు నేటికి అమలవుతున్నాయిరైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందిరైతు ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నాం వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా అత్యధిక పద్ధతిలో వ్యవసాయం చేసేలా రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నారురైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేశాందేశవ్యాప్తంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర ఏ రాష్ట్రంలో లేదు ఒక తెలంగాణ రాష్ట్రంలో తప్పరైతులు పండించిన సన్నం వడ్లను 500 బోనస్ ఇచ్చాం7 రకాల సన్నపు వడ్లు,చిరు ధాన్యాలు, వివిధ వంగడాల వినియోగం పై రైతు వేదికలో అవగాహన కల్పిస్తున్నాం.రైతులు సన్నాపూ వడ్లను పండించాలి. రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ తో సన్నాఫ్ వడ్లను కొనుగోలు చేస్తుంది.

# ఎస్ఐఆర్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి: తాసిల్దార్ బషీరుద్దీన్



సుల్తానాబాద్, జూన్ 23: (ప్రజా జ్యోతి ) ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తాసిల్దార్ బషీరుద్దీన్ సూచించారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో తహసీల్దార్ ఎం.డి. బసీరుద్దీన్ అధ్యక్షతన ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, నాయబ్ తహసీల్దార్ శంకర్, మండల పంచాయతీ అధికారి మౌనిక, ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్లు రాకేష్, అనిల్‌తో పాటు బీఎల్‌ఏలు, బీఎల్‌వోలు, గ్రామ కార్యదర్శులు, మున్సిపల్ ఆర్‌పీలు, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బషీరుద్దీన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై ఇప్పటికే సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామని తెలిపారు. ఇంటింటికి వెళ్లే ముందు సంబంధిత వార్డు లేదా ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, ఓటర్లకు ఒక రోజు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. 2002 సంవత్సరానికి ముందు జన్మించిన ఓటర్లు తమ వివరాల ధృవీకరణ కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. అలాగే రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వ్యక్తులను గుర్తించి, వారి అభిప్రాయం మేరకు ఒకే చోట ఓటు హక్కును కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశుభ్రత, పారదర్శకత కోసం ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, బీఎల్‌ఏలు, బీఎల్‌వోలు, గ్రామ కార్యదర్శులు, మున్సిపల్ ఆర్‌పీలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

### – పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ



ధర్మారం,జూన్23(ప్రజా జ్యోతి న్యూస్):యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ సూచించారు. రానున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ధర్మారం మండలం మేడారం గురుకుల బాలుర పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం,సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులు శారీరక,మానసిక సమస్యలతో పాటు నేరాల బారిన పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని డయల్-1908 లేదా ఈగల్ ఫోర్స్ వాట్సాప్ నంబర్ 8712671111కు అందించాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగి,తమ స్నేహితులను కూడా ఈ వ్యసనాల నుంచి దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్,ధర్మారం ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం ఒక లక్ష 50 వేల ఎల్ వో సి అందజేత..

### – ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

**ముత్తారం జూన్,23 (ప్రజా జ్యోతి)** మండలంలోని పోతారాం గ్రామానికి చెందిన నీలం రవి కి రూ 1,50,000 వేల ఎల్ వో సి మంజూరు చేసి ఇప్పించారు. పోతారాం గ్రామానికి చెందిన నీలం రవళి భర్త శ్రవణ్ కుమార్ కి అనారోగ్యశీ బాగులేక నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ 1,50,000/- వేలు మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు ఎల్ వో సి మంజూరు చేసి ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న




కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 23 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ ఆర్డీవో షర్మిలను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, ప్రజా సమస్యలు తదితర పలు అంశాలపై ఆర్డీవోతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చేయాల్సిన అవసరం ఉందని ఆకుల నరసన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కాశెట్టి శ్రీనివాస్, వేల్పుల వెంకటేష్, పడాల అజయ్, తిప్పారపు శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల వద్ద బోరు మోటర్ల కేబుల్ వైర్ల చోరీ



గంభీరావుపేట జూన్ 23 ( ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో బోరు మోటార్ల కేబుల్ వైర్ల చోరీ జరిగింది. స్థానిక పెద్ద కాలువ పరిసర ప్రాంతంలోని వ్యవసాయ భూముల వద్ద ఉన్న బోరు మోటార్ల వైర్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించికెళ్లారు. నీళ్లు పెట్టడానికై తెల్లవారి బోరు మోటార్ల వద్దకు వెళ్లిన రైతులు మోటార్ల వద్ద వైర్లు కోసి ఉండడం చూసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాదాపు 11 మంది రైతుల బోరు మోటార్ వైర్లను దొంగిలించికెళ్లినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ సంఘటన స్థానానికి వెళ్లి దొంగతనం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నారు పోసి నీరు పెట్టే క్రమంలో మోటార్ల వద్ద కేబుల్ వైర్లు దొంగలించడంతో రైతులను తీవ్రంగా నష్టపోయామని అన్నారు. బాధిత రైతులు కూర సురేష్. రైతులు పల్లె శ్రీనివాస్, వేషాల రామచంద్రం, గంట అశోక్, నారానీ దేవయ్య, గంట రాజు, పట్నం ఎల్లయ్య, మేళ్ల సాయిలు, దేవయ్య, కోట భూమయ్య, దుంపల పల్లి రాజు, ఈ సందర్భంగా ఎస్సైని నిందితులను పట్టుకోవాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన రామడుగు సర్పంచ్, ఉప సర్పంచ్



**రామడుగు, జూన్ 23 (ప్రజా జ్యోతి)** రామడుగు గ్రామ సర్పంచ్ మొయిజ్,ఉప సర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులతో పాటు వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.రామడుగు గ్రామ సర్పంచ్ మొయిజ్, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులతో పాటు వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కరీంనగర్ లోని తన కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని, ప్రతి ఇంటిలో పెద్ద కొడుకుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

## 2 కే రన్ ను జయప్రదం చేయాలి

**చొప్పదండి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుంచి వివేకానంద విగ్రహం వరకు బుధవారం ఉదయం 9 గంటలకు 2 కే రన్ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ ప్రజలు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## ఇంట్లో చోరీ చేసిన యువకుడు అరెస్ట్

### రూ.4 వేల నగదు, స్టీల్ గల్లాపెట్టె స్వాధీనం




**కరీంనగర్ క్రైం,జూన్ 23,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 4 వేల నగదు చోరీకి గురైన స్టీల్ గల్లాపెట్టెను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బొంత కుమార్ తన భార్యతో కలిసి కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న స్టీల్ గల్లాపెట్టెలోని నగదును బంకల ప్రభుకుమార్ (22) చోరీ చేసినట్లు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు,తేజలగూడ గ్రామ సమీపంలోని రైల్వే గేట్ వద్ద నిందితుడు ఉన్నట్లు సమాచారం అందుకుని అక్కడికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు చోరీ చేసినట్లు అంగీకరించడంతో అతని వద్ద నుంచి రూ. 4,వేల నగదు స్టీల్ గల్లాపెట్టెను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

## ఎస్ఐఆర్‌పై మైనారిటీలు ఆందోళన చెందొద్దు: ఎండి ముజీబ్



**కరీంనగర్ టౌన్,జూన్ 23(ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై మైనారిటీ వర్గాల్లో నెలకొన్న అపోహలను వీడాలని బీజేపీ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న “ఒకే దేశం -- ఒకే రాజ్యాంగం” లక్ష్యాన్ని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రస్తుతం ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియ విషయంలో మైనారిటీ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ముజీబ్ సూచించారు. ఈ ప్రక్రియలో భారతీయ పౌరులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, అనవసర ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అక్రమ ఓట్ల తొలగింపు ప్రక్రియలో భాగంగా ఇతర దేశాల నుంచి వచ్చి అక్రమంగా ఓటు హక్కు పొందిన వారిని గుర్తించి, వారి పేర్లను జాబితా నుంచి తొలగించే అవకాశమే ఉంటుందని ఆయన వివరించారు. భారతీయ పౌరులైన అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగదన్నారు. ఎస్ఐఆర్ అనేది ప్రతి 20 ఏళ్లకు ఒకసారి దేశవ్యాప్తంగా నిర్వహించే సాధారణ పరిపాలనా ప్రక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, అర్హులైన వారికే ఓటు హక్కు ఉండేలా చూడడం లక్ష్యంగా ఈ ప్రత్యేక సవరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇది ఏ ఒక్కవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న చర్య కాదని, కేవలం నిబంధనల ప్రకారం ఓటరు జాబితాను సరిచేసే ప్రక్రియ మాత్రమేనని పేర్కొన్నారు. వదంతులను నమ్మకుండా వాస్తవాలను గ్రహించాలని మైనారిటీ సోదరులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## అనుమతులు లేని తరగతుల నిర్వహణపై శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా




**సుల్తానాబాద్, జూన్ 23: ( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండానే పై తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్యం రంగురంగుల కరపత్రాలు, ఆకర్షణీయ ప్రకటనలతో విద్యార్థులను ఆకట్టుకుని ఫీజుల్లో రాయితీలు ఇస్తామని చెప్పి, చేరిన తర్వాత పూర్తి ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిం చారు. అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పాఠ్యపుస్తకాలను కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే పై తరగతులను నిర్వహిస్తున్న పాఠశాల గుర్తింపును రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ముందు సంబంధిత తరగతులకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ విషయంపై మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్యను వివరణ కోరగా, శ్రీ చైతన్య పాఠశాలకు ప్రస్తుతం ఏడో తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని తెలిపారు. 8వ, 9వ, 10వ తరగతులకు అనుమతుల కోసం యాజమాన్యం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు మంజూరు కాలేదని చెప్పారు. అయినప్పటికీ ఆయా తరగతుల్లో అడ్మిషన్లు తీసుకున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరే జస్వంత్, తాడిగొప్పుల అనూప్ సాయి, ఆర్నకొండ ఆదిత్య, చాట్ల జస్వంత్, కనకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవా చోరీ కేసు ఛేదించిన వన్‌టౌన్ పోలీసులు

### – ఆరుగురు అరెస్ట్..కారు,నగదు స్వాధీనం



**కరీంనగర్ క్రైం,జూన్ 23,ప్రజాజ్యోతి:** కరీంనగర్ గణేష్‌నగర్‌లో జరిగిన టయోటా ఇన్నోవా కారు చోరీ కేసును కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామచందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు కల్లేపల్లి జానీ వద్ద ఉన్న ఇన్నోవా కారును తిరిగి పొందేందుకు అతని స్నేహితుడు యేరువ జోజిరెడ్డి పథకం రచించాడు. తన వద్ద ఉన్న డూప్లికేట్ కీతో మరో ఐదుగురి సహాయంతో జూన్ 17న గణేష్‌నగర్‌లో పార్క్ చేసి ఉన్న కారును అపహరించారు. కారులో ఉన్న రూ. 42 వేల నగదు,శాంసంగ్ గెలాక్సీ ఫోల్డ్-4 మొబైల్ ఫోన్,రెండు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చెక్కులు, చెక్‌బుక్,బ్యాంక్ పాస్‌బుక్‌ను కూడా తీసుకెళ్లారు. చోరీ చేసిన కారును విజయవాడకు తరలించే ప్రయత్నంలో నిందితులు కరీంనగర్ బైపాస్‌లోని ఆటోనగర్ వద్ద పోలీసులకు చిక్కారు. వారి వద్ద నుంచి ఇన్నోవా కారు,నగదు,మొబైల్ ఫోన్, చెక్కులు,చెక్‌బుక్,పాస్‌బుక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు సీఐ తెలిపారు.

# కరీంనగర్ లో స్టార్ హెల్త్ ఉచిత వైద్య సేవల కేంద్రం ప్రారంభం

**– 172 రోజుల్లో 3,600 మందికి సేవలు, వైద్యం పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితం.**

**– స్టార్ హెల్త్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బిజినెస్ హెడ్ కేబీబీ శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం.**



**కరీంనగర్ టౌన్ జూన్ 23 (ప్రజాజ్యోతి )**ఆరోగ్య బీమా రంగంలో అగ్రగామిగా ఉన్న స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'ఆరోగ్య సేవా కేంద్రం ప్లస్'ను మంగళవారం రోజున, అధికారికంగా ప్రారంభించింది. సంస్థ ఆంధ్రప్రదేశ్--తెలంగాణ వ్యాపార విభాగాధిపతి కేబీబీ శ్రీనివాస్ ఈ కేంద్రాన్ని ప్రారంభించగా, జోనల్ మేనేజర్ కుమార్ గోపు, ప్రాంతీయ మేనేజర్ జీ. సురేష్ తదితరులు హాజరయ్యారు. పిరమల్ స్వాస్థ్య సంస్థ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన ఎంబీబీఎస్ వైద్యుల సేవలు, ప్రయోగశాల పరీక్షలు, మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ప్రారంభమైనప్పటి నుంచి 172 పనిదినాల్లో 3,600 మందికిపైగా రోగులకు సేవలు అందించగా, రోజుకు సగటున 50 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. ఈ కేంద్రంలో పూర్తి రక్తపరీక్ష, రక్తంలో చక్కెర స్థాయి, హీమోగ్లోబిన్, సీఆర్‌పీ, ఈసీజీ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. అలాగే సాధారణ జ్వరాలు, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నారు. అర్హులైన వారికి న్యుమోకాకల్ టీకా, నోటి ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా కేబీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ, మధుమేహం, రక్తపోటు వంటి అంటురాని వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు నిర్ధారణ, నివారణ వైద్య సేవలు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలపై ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రస్తుతం తెలంగాణలో ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్‌లలో నాలుగు ఆరోగ్య సేవా కేంద్రాలు నిర్వహిస్తున్న స్టార్ హెల్త్, దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల్లో 32 కేంద్రాల ద్వారా వేలాది మందికి సేవలు అందిస్తోంది. సుభాష్‌నగర్‌లోని రోహన్ ఆసుపత్రి పక్కన ఉన్న ఈ కేంద్రం సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని అపాయింట్‌మెంట్‌లు, వివరాల కోసం 9247573114 నంబర్‌ను సంప్రదించ వచ్చని హాస్పిటల్ నిర్వాహకులు కోరారు.

# తవ్వారు వదిలారు

**– ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం**

**– సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు.**



**కరీంనగర్ టౌన్, జూన్ 23 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ నగరంలోని 40 వ డివిజన్ హనుమాన్ నగర్ లో డ్రైనేజీ నిర్మాణం కోసం బ్లూబెల్స్ స్కూల్ పక్కన సంధి రహదారి వెంబడి డ్రైనేజీని తవ్వి ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం అని అన్నారు. స్కూల్ పక్కనే పిల్లలు వందలాది మంది రోజు వస్తు పోతుంటారని స్కూల్ పక్కన కనీస హెచ్చరికలు లేకుండా పనులు చేయడం పూర్తిగా బాధ్యత రాహిత్యంగా ఉందని దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే సమాధానం చెప్పాలన్నారు. నిత్యం వందలాది మంది రోడ్డు వెంబడి వెళ్తుంటారని సైనింగ్ బోర్డులు ఎలాంటివి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దానికి మున్సిపల్ అధికారులు వత్తాసు పలకడం చూస్తుంటే విచిత్రంగా ఉందన్నారు. ఒక రోడ్డును తవ్వినప్పుడు ఎలాంటి బోర్డు లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలకు ఏమైనా జరుగుతే పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ భరించాల్సి వస్తుందని వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కాంట్రాక్టర్ పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని పైడిపల్లి రాజ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి.**

**కోనరావుపేట, జూన్ .23(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి తనిఖీలు చేయడంతో పాటు వారికి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రాణాలు నడిరోడ్డుపై బలికాకుండా ఉండాలంటే మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమాలలో ఏఎస్ఐ తిరుమల బాబుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 75 ట్రాక్టర్ల అక్రమ ఇసుక పట్టివేత

**కరీంనగర్ క్రైం, జూన్ 23, ప్రజాజ్యోతి:** కొత్తపల్లి వండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించి మూడు అక్రమ ఇసుక డంపులను సీజ్ చేశారు. బావుపేట గ్రామ పరిధిలో గుర్తించిన ఈ డంపుల్లో మొత్తం 75 ట్రాక్టర్ల లోడ్ల ఇసుక ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను కూడా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

**– సఖి కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**– 1098, 181 హెల్ప్‌లైన్ మహిళలు, బాలికలు వినియోగించుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– సంక్షేమ శాఖపై అధికారులతో సమీక్ష**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ –23 (ప్రజాజ్యోతి) జిల్లా సంక్షేమ శాఖ అధికారులు బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సఖి కేంద్రం, పోషకాహార లోపం, హెల్ప్ లైన్ నెంబర్లు వినియోగించుకోవడం, సంక్షేమ శాఖ, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ 1098, 181 హెల్ప్ లైన్ సేవలు మహిళలు, బాలికలు వినియోగించు కోవాలని సూచించారు. సఖి కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో పోషకాహార లోపం ఉన్న బాల,బాలికలను గుర్తించాలని, వారికి ప్రత్యేక వైద్య సేవలు, పోషకాహారం పకడ్బందీగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయాల్లో విద్యార్థులు డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని సూచించారు. బాలల సంరక్షణ కేసులపై సుదీర్ఘ సమీక్ష చేశారు.

సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

– ఎస్సై శ్రీనివాస్



రామగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ సూచించారు. మండలంలోని పన్నూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని తెలిపారు. డ్రగ్స్ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. ఒకసారి మత్తు పదార్థాల కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్‌లో ఉద్యోగాలు, ఉన్నత విద్య, విదేశీ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని, మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయా లని కోరారు. అనంతరం విద్యార్థినులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రోడ్లు, ఫుట్ పాత్ ల ఆక్రమణలపై నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు.



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 23(ప్రజాజ్యోతి ):- రోడ్లు, ఫుట్ పాత్ ల ఆక్రమణలపై నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు.

నగరంలో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న రోడ్లు, ఫుట్ పాత్‌ల ఆక్రమణలపై నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మంగళవారం రోజు టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ పోలీసుల సహకారం తో నగరంలో ఆక్రమణల తొలగింపు పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని పలు ప్రధాన కూడళ్లతో పాటు అత్యంత రద్దీగా ఉండే కింది ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ?కలెక్టర్ క్యాంపు కార్యాలయం రోడ్డు, ?శనివారం మార్కెట్ రోడ్డు, ?రాజీవ్ చౌక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న దుకాణాలను, రోడ్లపైకి చొచ్చుకువచ్చిన తాత్కాలిక షెడ్లను, తోపుడు బండ్లను తొలగించారు. రోడ్లు, ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపారం చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. నగర వ్యాప్తంగా ఫుట్ పాత్, రోడ్ల ఆక్రమణల పై ప్రత్యేక డ్రైవ్ ను నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వేణ, శ్రీధర్, తేజశ్వనీ, సాయి చరన్, నవీన్,ఖాధర్, ట్రాఫిక్ ఎస్సై హనుమంతరావు, డిఆర్ఎఫ్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





ధర్మారం,జూన్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ధర్మారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన విత్తన మేళాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి, మొక్కజొన్న పంటలు రికార్డు స్థాయిలో దిగుబడినిచ్చాయని తెలిపారు. అధికారుల సమన్వయంతో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు నాలుగు నుంచి ఐదు రోజుల్లోనే చెల్లింపులు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించకపోయినా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. వానాకాలం సాగులో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలనే రైతులు సాగు చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విత్తనాలను సాగు చేసిన రైతులకు బోనస్ సైతం అందుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా కోసం కొత్త యాప్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు జిల్లాకు అవసరమైన యూరియాలో ఎక్కువ భాగం ఇప్పటికే అందుబాటులో ఉందన్నారు. మార్కెట్‌లో దొడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ తగ్గిన నేపథ్యంలో రైతులు సన్న వడ్ల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఎఎంసీ చైర్మన్ రూప్లా నాయక్,పెద్దపల్లి ఏసీపి జి.కృష్ణ,సీఐ కె. ప్రవీణ్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏడిఏ పెద్దపల్లి శ్రీనాథ్,ఏడీఏ పెద్దపల్లి టెక్నికల్ కాంత రావు,మండల వ్యవసాయ అధికారి ప్రకాష్,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో విత్తన మేళా

– రైతులకు నాణ్యమైన విత్తనాల ప్రదర్శన, అమ్మకాలు



రామగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి) : రత్నాపూర్ రైతు వేదికలో "విత్తనమేల --రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను ప్రదర్శించి అమ్మకాలు చేపట్టారు. వరిలో ప్రాధాన్యత కలిగిన బిపిటి-5204, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-7715, కేఎన్ఎం-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా వంగడాలను ప్రదర్శించగా, పప్పు దినుసుల పంటలైన పెసర, కంది, నూనె గింజల పంటలైన నువ్వు విత్తనాలను కూడా రైతుల కోసం అందుబాటులో ఉంచారు. రైతులు వివిధ వంగడాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని సాగుకు అనువైన విత్తనాల ఎంపికపై అవగాహన పొందారు. అదేవిధంగా నానో యూరియా, నానో డీఏపీ, ట్రైకోడెర్మా, పీఎస్‌బీ వంటి ఎరువుల వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి వాటి అమ్మకాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యానవన పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రణీత్ కుమార్ పాలిటెక్నిక్‌లో అందిస్తున్న కోర్సులు, ప్రవేశాల వివరాలను తెలియజేశారు. అలాగే బొకేలు, కీచైన్ల తయారీ వంటి నైపుణ్య శిక్షణల గురించి వివరించారు. ఈ విత్తన మేళాలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ, పొన్నూరు సర్పంచ్ చిందం మహేష్, సుందిళ్ల సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, లొంక కేసారం సర్పంచ్ వీరగోని రమాదేవి, ఏఈవోలు అరవింద్, మౌనిక, రమేష్, విత్తనాల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## పీఎం యోజన ఎపీకే పేరుతో మోసం



**ఖాతా నుంచి రూ.94,999 కాజేసిన సైబర్ నేరగాళ్లు**

కరీంనగర్ క్రైం,జూన్ 23,ప్రజాజ్యోతి: కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో పంపిన నకిలీ ఎపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసిన ఓ వ్యక్తి సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ. 94,999 కోల్పోయిన ఘటన కరీంనగర్‌లో వెలుగుచూసింది,త్రీ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంవావిలాలపల్లికి చెందిన మావురపు తిరుపతి (37) అనే వ్యక్తి జ్యోతినగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు శాఖలో ఉన్నతన ఖాతా నుంచి జూన్ 16న అనుమానాస్పదంగా నగదు డెబిట్ అయింది. అయితే ఆ సమయంలో ఎలాంటి ట్రాన్సాక్షన్ సందేశాలు రాలేదు. మరుసటి రోజు ఖాతాను పరిశీలించగా తన అనుమతి లేకుండానే రెండు విడతల్లో రూ. 82,999,రూ. 12,000 చొప్పున మొత్తం రూ. 94,999 డెబిట్ అయినట్లు గుర్తించారు. అనంతరం ఫోన్‌ను పరిశీలించగా పీఎం యోజన పేరుతో వచ్చిన ఎపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ఈ మోసం జరిగినట్లు తేలింది. దీంతో బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశాడు. అనంతరం పోలీసులను ఆశ్రయించి తన డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు,

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - ఎస్సై నరేష్ కుమార్



**కొడిమ్యాల, జూన్ 23,(ప్రజాజ్యోతి):** మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, విద్యార్థులు వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్ఐ నరేష్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవిత లక్ష్యాలు దూరమవుతాయని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఆరోగ్యంతో పాటు కుటుంబ ,సామాజిక జీవితంపైన తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటికి దూరంగా ఉంటూ చదువుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, సీనియర్ అధ్యాపకులు వేణు, జయపాల్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ తిరుపతి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ వివాదాల నివారణకే రీ సర్వే

## - అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత



**బీర్పూర్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** గ్రామస్తులు, రైతుల భూములకు శాశ్వత రక్షణ కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి రీ సర్వే'పై బుధవారం కోమనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా డొంకేశ్వరం భూములకు సంబంధించిన రైతులకు ఈ సర్వే విధానాన్ని వివరించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న ఈ రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతులు తమ భూముల సరిహద్దులను స్పష్టంగా తెలుసుకునేందుకు, ఎలాంటి పొరపాట్లు లేని డిజిటల్ పాస్ పుస్తకాలు పొందేందుకు ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆమె కోరారు. అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, స్థానిక తహసీల్దార్ సుజాత, కోమనపల్లి గ్రామ సర్పంచ్ స్వాతి ప్రత్యేకంగా పాల్గొన్నారు. అలాగే అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మరియు పంచాయతీ కార్యదర్శి, జి.పి.వో లతో పాటు స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, డొంకేశ్వరం ప్రాంత రైతులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అధికారులు రైతుల సందేహాలను నివృత్తి చేసి, సర్వే సజావుగా సాగేలా ప్రణాళికలు వివరించారు.

# సీనియర్ సిటిజెన్ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



**జగిత్యాల, జూన్ 23,(ప్రజా జ్యోతి).** వృద్ధాప్యంలో తల్లిదండ్రులు నిరాధరణకు గురికాకుండా వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తల్లిదండ్రుల భద్రత చట్టం-2026 తీసుకువచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వయోవృద్ధుల వేధింపుల నివారణపై నిర్వహిస్తున్న అవగాహన పక్షోత్సవాల సందర్భంగా టాస్క్ ముద్రించిన అవగాహన పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. జిల్లా కేంద్రంలో తన వినతి మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వృద్ధాశ్రమం నిర్మాణం పూర్తయిందని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు. అదేవిధంగా వృద్ధులకు అల్పాహారం, వైద్య సేవలు, వినోద కార్యక్రమాల కోసం డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పిల్లల నిరాధరణకు గురవుతున్న సీనియర్ సిటిజెన్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సంఘ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, పి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్ తదితరుల సేవలను ఎమ్మెల్యే అభినందించారు.

అనంతరం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంలో అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం, నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, జీ. నర్సింహారావులు వృద్ధుల సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేసి రాష్ట్రంలోనే జగిత్యాలను ముందంజలో నిలిపారని ఆయ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నారాయణ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సూచించిన సన్నరకాలే సాగు చేయాలి

## - జిల్లా ఉప వ్యవసాయ సంచాలకుడు డా.జాన్ సుధాకర్



**కొడిమ్యాల, జూన్ 23,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం సూచించిన సన్నరకాల వరి విత్తనాలను సాగు చేసి ప్రోత్సాహకాలు పొందాలని జిల్లా ఉప వ్యవసాయ సంచాలకుడు డా.జాన్ సుధాకర్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కొడిమ్యాల, పూడూరు రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించి బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం--1638, డబ్ల్యూజీఎల్--44, కేఎన్ఎం--7715 తదితర సన్నరకాల వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు.రైతులు ఈ రకాలను సాగు చేసి నాణ్యమైన దిగుబడులతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని సూచించారు. అనంతరం 'ఖేత్ బచావో అభియాన్' పై రైతులకు అవగాహన కల్పిస్తూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధానాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, తేజస్విని, శ్రీలతతో పాటు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో విత్తన మేళా.. యూరియా యాప్‌పై అవగాహన



**బీర్పూర్, జూన్ 23 (ప్రజా జ్యోతి):**బీర్ పూర్ మండలంలోని బీర్ పూర్, కొల్వాయి, మంగేల, కండ్లపల్లి రైతు వేదికలలో వానాకాలం పంట సీజన్ కొరకు బుధవారం ప్రత్యేక "విత్తన మేళా"ను ప్రారంభించారు. ఈ మేళాలో రైతులకు సాగుకు అనువైన వరి సన్నరకాలు, కందులు, పెసర్లు, పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచగా, రైతులు తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేశారు. అనంతరం రైతులకు డిజిటల్ సేవలపై అవగాహన కల్పిస్తూ "యూరియా బుకింగ్ యాప్" పనితీరును వ్యవసాయ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి, ఏఈఓలు అయ్యోరి వినోద్, వద్లూరి శిరీష, పీఏసీఎస్ చైర్మన్ పి. నవీన్ రావు, వైస్ చైర్మన్ ఊరడి కొమిరెల్లి, ఏఎంసీ డైరెక్టర్ జోగిరెడ్డి, స్థానిక సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మరియు మండల రైతులు పాల్గొన్నారు.

# అంజన్న ఆలయం విధుల్లో ఈవో డ్రైవర్

## – ఈవోనే చెప్పారంటూ విధుల నిర్వహణ



**మల్యాల,జూన్ 23, ప్రజా జ్యోతి:**కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల ఇష్టారాజ్యం నడుస్తుందనడానికి నిదర్శనంగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. మంగళవారం అంజన్న ఆలయ ఈవో అంజన రెడ్డి పర్సనల్ కార్ డ్రైవర్ టికెట్ క్యాష్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తూ కనబడడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తనను మీరు టికెట్లు ఎందుకు అమ్ముతున్నారు? ఉద్యోగులు లేరా? అనే ప్రశ్నలను అంజన్న భక్తులు సంధించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఆలయ ఈవోనే తనను టికెట్ క్యాష్ కౌంటర్ పై కూర్చోమన్నాడు అనడం గమనార్హం. అయితే తాను గతంలో కూడా టికెట్లు ఇచ్చాను అని నిర్మొహమాటంగా చెప్పడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ ఈవో పర్సనల్ డ్రైవర్ విక్రమ్ క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆలయ అధికారులు ఉండగా ప్రైవేట్ వ్యక్తులు విధులు నిర్వహించడం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామికి వివిధ రూపాల ద్వారా ఆదాయం సమకూరు తుంది. అయితే ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి కొన్ని విధులు వెళ్లడం వల్ల అంజన్న ఆదాయానికి గండి పడే అవకాశం ఉన్నట్లు అంజన్న భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఆలయ పర్యవేక్షకులు ఎక్కడున్నట్లు అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి ఘట నలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అంజన భక్తులు కోరుతున్నారు.

# డ్రగ్స్‌తో భవిష్యత్తు శూన్యం

## – బీర్ పూర్ ఎస్సై సబ్బాని రాజు



**బీర్‌పూర్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీర్ పూర్ సబ్-ఇన్‌స్పెక్టర్ సబ్బాని రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి అలవాటు పడితే విద్యార్థుల బంగారు భవిష్యత్తు పూర్తిగా దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొని, మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# విత్తన మేళాకు రైతుల విశేష స్పందన



**కథలాపూర్, జూన్ 23(ప్రజాజ్యోతి):** కథలాపూర్, అంబారిపేట రైతు వేదికల్లో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తన మేళాకు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏఓ యోగిత వరి, మొక్కజొన్న విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ ఉత్పత్తులను రైతులకు ప్రదర్శనకు ఉంచారు. కార్యక్రమానికి ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్సై హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. నానో ఎరువుల వినియోగం, ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించగా, రైతులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీవో, ఏఈవోలు పాల్గొన్నారు. విత్తనాలు, నానో ఎరువులు ఒకేచోట లభించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మల్యాల, జూన్ 23, ప్రజాజ్యోతి:** కొండగట్టు ఆంజనేయస్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలి కి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించా రు.ఆ ంజనే యసా ్వమివారిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం అర్చకులు ఆయన కు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అంద జేశారు. ఆయన వెంట ఆలయ అధికారులు, ప్రజాప్ర తి నిధులు,పార్టీ నాయకులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు. జగిత్యాల



**జగిత్యాల అర్బన్,జూన్ 23,(ప్రజా జ్యోతి).** జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు" కార్యక్ర మంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని జగిత్యాల రైతుల పక్షాన వ్యవసాయం, సన్న వడ్ల సాగుపై సూచనలు, సలహాలు అందించారు.అనంతరం రైతులకు ప్రభుత్వం తరపున 100 శాతం సబ్సిడీపై కంది చిరు సంచులు మరియు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని, అందులో భాగంగానే వలంతరి క్షేత్రంలో విద్యార్థుల కోసం కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు.అలాగే వలంతరిలో ఆర్గానిక్ వ్యవసాయ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. లక్ష్మీపూర్‌లో సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు పండ్లు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. జగిత్యాల రైతు బజార్ రైతులకు వరంలా మారిందని, హోల్‌సేల్ మార్కెట్ ద్వారా వివిధ జిల్లాల నుంచి కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు.త్వరలో బిట్ బజార్‌లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ప్రారంభం కానుందని తెలిపారు. రైతులు పంటలకు తెగుళ్లు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వరి, మొక్కజొన్న పంటల కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతుల పక్షాన అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మా చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్‌లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్, శాస్త్రవేత్త విజయ్ భాస్కర్, మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, పెండెం రాములు, బాలముకుందం, ఉపసర్పంచ్ గంగాధర్, ఏడీఏ తిరుపతి నాయక్, ఏఓ వినీల, ఏఈఓ నాగరాజు, మంజుల, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, సురేష్, సతీష్, శంకర్, గంగారెడ్డి, నారాయణ, మల్లేశం, పంబాల రాము, శ్రీధర్, మహేష్, శరత్ రావు, ప్రవీణ్ రావు, సాయి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్

**మల్యాల, జూన్ 23, ప్రజా జ్యోతి :**కొండగట్టు ఆంజనేయస్వామి వారిని మంగళవారం హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్ దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఆయన ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దర్శనం అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను జస్టిస్ పుల్లా కార్తీక్‌కు అందజేశారు. ఆయన వెంట ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# మేడిపల్లిలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు -- సన్మాన కార్యక్రమం



**మేడిపల్లి.జూన్ 23 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం (ట్రూజీ) ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు, పదోన్నతి పొందిన ఎంపీఓకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ అంజుమ అధ్యక్షత వహించారు.పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఎంపీఓ పి. నీరజతో పాటు, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, రవీందర్, మౌనిక, లక్ష్మి, ఆదిరెడ్డి, ప్రశాంత్, శ్యామలలను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అంజుమ మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న సిబ్బంది గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో విశేష కృషి చేశారని కొనియాడారు. పదోన్నతి పొందిన ఎంపీఓ నీరజ సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బదిలీలు ఉద్యోగ జీవితంలో సహజమని, కొత్త బాధ్యతల్లోనూ ఇదే నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంపీఓ నీరజ కార్యదర్శులందరినీ ఒక కుటుంబంలా నడిపించారని, ప్రతి సమస్యలోనూ మార్గదర్శకురాలిగా నిలిచారని తెలిపారు. బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు మండల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులకు, సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# ఏడు రకాల సన్నాళ్లకే బోనస్

## - మండలంలో విత్తన మేళ



**మల్యాల,జూన్ 23,ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నపు వరి ధాన్యానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ బోనస్ అందుతుందని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు. మంగళవారం తాటిపల్లి గ్రామ రైతు వేదికలో ప్రత్యేక విత్తన మేళ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల, తాటిపల్లి గ్రామాలలోని రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా కెఎన్ఎమ్-1638, ఆర్ఎంఆర్-15048, హెచ్ఎంటి, సోనా, జైశ్రీరామ్, బిపిటి-5204 ఈ సన్న రక వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. పైన తెలిపిన సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నదని, ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండలం వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, మానల సర్పంచ్ పాపారావు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, వరుణ్, శ్రీలేఖ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం చాటిన కాంగ్రెస్ నేత

## - మోడల్ స్కూల్లో కుమారుడిని చేర్పించిన ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్



**మేడిపల్లి,జూన్ 24 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు, వసతులు కల్పిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతోంది. ఈ క్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్ తన కుమారుడు మేదరి సందేశ్ను మేడిపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్లో చేర్పించి ప్రభుత్వ విద్యపై తన విశ్వాసాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడం, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం వంటి చర్యలు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతోనే తన కుమారుడిని ప్రభుత్వ మోడల్ స్కూల్లో చేర్పించినట్లు మేదరి లాజర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్, మండల ఉపాధ్యక్షులు మార్గం నర్సారెడ్డి, వార్డు సభ్యులు కేతవేని రాజేష్, తునికి రాజు కుమార్, గంగశేఖర్, గంగా రెడ్డి పాల్గొన్నారు.

# మేడిపల్లి మండలంలో విత్తన మేళా ప్రారంభం



**మేడిపల్లి,జూన్ 23 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జూన్ 23 నుంచి 30 వరకు ప్రత్యేక విత్తన మేళా (సీడ్ మేళా) నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన సన్న రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు రైతు వేదిక, పోరుమల్ల, రైతు వేదిక, మేడిపల్లి కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి. వాటిలో కెఎన్ఎం-1638, కెఎన్ఎం-7715, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూజీఎల్-44, బీపీటీ-5204 రకాలు ఉన్నాయి.ఈ సందర్భంగా కల్వేర్ మండల వ్యవసాయ అధికారి ఎండి. షహీద్ అలీ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రత్యేక బోనస్ లభిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సిఫార్సు చేసిన విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని సూచించారు.కార్యక్రమంలో సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) గంగ లక్ష్మి, సృజన, రైతులు క్యాతం శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్, గంగాశేఖర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ సూచించిన సన్న రకాల వరి విత్తనాలను సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని రైతులకు అధికారులు పిలుపునిచ్చారు.

# జగిత్యాల ట్రస్మా ఆధ్వర్యంలో డిటిఓ వెంకన్న కొవ్వొత్తులతో ఘన నివాళి



**జగిత్యాల, జూన్ 23:ప్రజా జ్యోతి.** రవాణా శాఖలో కర్తవ్యనిర్వహణలో నిబద్ధత, మానవత్వంతో పేరు తెచ్చుకున్న భూపాల పల్లి డీటీఓ వెంకన్న అకాల మరణం పట్ల తెలంగాణ రికగనైజెషన్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్రావు మాట్లాడుతూ,భూపాలపల్లి డీటీఓ వెంకన్నతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన మరణం రవాణా శాఖకు తీరని లోటని అన్నారు.అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్రావు మాట్లాడుతూ, వెంకన్న కేవలం అధికారిగా కాకుండా మానవత్వంతో అందరినీ ఆదరించే వ్యక్తిగా గుర్తుండిపోతారని అన్నారు. ఎవరినైనా ఎంతో ప్రేమగా పలకరించే మంచి మనసున్న అధికారి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి, ముఖ్యంగా వారి పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.జిల్లా రవాణ శాఖ అధికారిసంధాని మాట్లాడుతూ, ఇటీవలే బదిలీపై వెళ్లిన వెంకన్న విధి నిర్వహణలోనే అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సేవలను రవాణా శాఖ ఎప్పటికీ మరవలేదని పేర్కొన్నారు.అనంతరం ట్రస్మా ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి వెంకన్న చిత్రపటానికి నివాళులు ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో , రవాణా శాఖ అధికారులు రామారావు, సాయికిరణ్, రియాజ్, ట్రస్మా బాధ్యులు రవిప్రసాద్, గంగారెడ్డి, జగన్మోహన్రెడ్డి, రాజుగౌడ్, రవీందర్, రాబర్ట్, రాంబాబు, రాజేందర్, విలేకరులు, అభిమానులు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.